W W W.EPAPER.MAHADAILY.COM

మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

3-5-2025



## పర్మిషన్ ఒక చోట.. నిర్మాణం మరో చోట

- కోర్టుకేసులో ఉన్న భూమికి పెట్రోల్ బంక్ నిర్మాణ అనుమతులు
- అనుమతులు ఇచ్చిన ఆర్డీవో, తహసీల్దార్.. అనుమతి పత్రాల్లో కనిపించని సర్వేయర్, ఆర్ఐ రిపోర్ట్..?
- బాధితుడు మొత్తుకుంటున్న, కోర్టు మందలించిన పట్టించుకోని కూసుమంచి రెవెన్యూ అధికారులు
- రీవెరిఫికేషన్ చేస్తమన్న హామి ఇచ్చిన తహసిల్దార్.. పెట్రోల్ బంక్ పనులు తక్షణమే ఆపేయాలి

10



## కష్టపడ్డ వారికి పదవులు దక్కుతాయి

05

- రూ.9.21 లక్షల కల్యాణ లక్ష్మి, సీఎం ఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ.
- ముఖ్య నాయకుల సమావేశంలో ఎంపీ, ఎమ్మెల్యే

కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కష్టపడ్డ ప్రతి ఒక్కరికి పదవులు దక్కుతాయని ఇప్పటికే పలు నామినేటెడ్ పోస్టుల్లో కష్టపడ్డ వారికి స్థానం దక్కుతుందనీ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రగమాయి అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి ఎంపీ రామసహాయం రఘు రామిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా పెహల్గం మృతులకు సంఘభావంగా మౌనం పాటించారు. అనంతరం ఎంపీ రామసహాయం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమాన్ని రెండు కళ్ళ మాదిరిగా నడిపిస్తుందన్నారు.



## ఆపరేషన్ కగార్ నిలిపేయండి

04

- ఖమ్మంలో మానవహారం
- అఖిలపక్షాల ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వానికి శాంతి చర్చల డిమాండ్

గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలే పార్టీకి పునాదని, గ్రామ కేడర్ ను మరింత బలోపేతం చేసే దిశగా పార్టీ అడుగులు వేస్తుందన్నారు. ఎమ్మెల్యే రాగమయి మాట్లాడుతూ పలు ఆలయ కమిటీలు, మార్కెట్ కమిటీ లు, ఇందిరమ్మ కమిటీలతో పాటు పలు నామినేటెడ్ పోస్టుల్లో పార్టీ కోసం కష్టపడిన వారికి ఇప్పటికే అవకాశాలు దక్కాయని తెలిపారు.




# టీం వర్క్‌తోనే అభివృద్ధి




## మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

- సింథటిక్ రన్నింగ్ ట్రాక్ నిర్వహణకు పక్కా ప్రణాళిక
- 20 ఎకరాలలో క్రికెట్ స్టేడియం నిర్మాణానికి కృషి
- ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో చేపట్టిన సింథటిక్ రన్నింగ్ ట్రాక్, టేబుల్ టెన్నిస్ హాల్, ఎన్టీఆర్ సర్కిల్ నుండి ఐటీ హబ్ వరకు ఫుట్ పాత్ నిర్మాణ పనులకు శంకుస్థాపన

ఖమ్మం, మహా

ఒక సంస్థ, వ్యవస్థ అభివృద్ధిలో నడవాలంటే టీం వర్క్ చాలా ముఖ్యమని, ఒక్కరి వల్ల ఏదీ సాధ్యం కాదని, టీం వర్క్ తోనే అభివృద్ధి సాధ్యం అవుతుందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం మంత్రి సర్దార్ పటేల్ స్టేడియంలో 8 కోట్ల 50 లక్షలతో చేపట్టిన సింథటిక్ రన్నింగ్ ట్రాక్, 50 లక్షలతో చేపట్టిన టేబుల్ టెన్నిస్ షెడ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.

09



# నీట్ పరీక్షకు ఖమ్మం సిద్ధం

## సమయపాలనే కీలకం.. ఒక్క నిమిషం ఆలస్యం.. జీవితంపై ప్రభావం!

**ఖమ్మం - మహా:** నలభై లక్షల రోగులకు వైద్యం అందించాలన్న కలల్ని కన్న యువతకు, సుదీర్ఘ సమయంపాటు కష్టపడి చదువుతున్న ఇంటర్ విద్యార్థులకు కీలకమైన రోజు -మే 4. నీట్ యూజీ ప్రవేశ పరీక్ష. దేశవ్యాప్తంగా లక్షల మంది విద్యార్థులతోపాటు, ఖమ్మం జిల్లాలోనూ 2,739 మంది అభ్యర్థులు పరీక్షకు సిద్ధమయ్యారు. అయితే ప్రశ్నాపత్రం కన్నా ముందే వాళ్ల ముందున్న అసలైన పరీక్ష "సమయపాలన". పరీక్ష మధ్యాహ్నం 2 గంటలకు మొదలవుతుంది. కానీ గేట్ మాత్రం మధ్యాహ్నం 1.30 నిమిషాలకు క్లోజ్. అంటే సరిగ్గా చెప్పాలంటే.. ఒక నిమిషం ఆలస్యం జీవితంపై ప్రభావం చూపించగలదు.



ఆలస్యం అయితే ఎలాంటి కనికరం లేదు. పరీక్ష కేంద్రాల్లో ఉదయం 11 గంటల నుంచే అభ్యర్థులను అనుమతిస్తారు. దాదాపు రెండు గంటల పాటు వేటింగ్, పరీక్షకు ముందు ఆత్మవిశ్వాసాన్ని నిలబెట్టుకోవడం ఇవి కూడా పరీక్షలో భాగమే. అయినా కొందరు చివరి నిమిషం వరకు వస్తూ తడబడే అవకాశం ఉంది. పరీక్షా కేంద్రాలు ఇప్పటికే ఖచ్చితంగా నిర్ణయించబడ్డాయి. అవి ఎక్కడున్నాయో తెలుసుకొని, ఒక రోజు ముందు కేంద్రానికి వెళ్లి చూసే పని ఎవరు చేయలేదో వారే ఎక్కువ ముప్పున పడతారు. కాలుష్య నగర రవాణా పరిస్థితులు, ప్రయాణాల ఆలస్యం ఇవన్నీ 'ప్రశ్నా పత్రం' దాటే ముందే దెబ్బతీసే చిక్కులు. ఇంకొక ప్రధాన అంశం పరీక్షా హాల్లో ఎలక్ట్రానిక్ పరికరాలకు నిషేధం. సెల్ ఫోన్, బ్లూటూత్, ఇయర్ ఫోన్స్, స్మార్ట్ వాచ్‌లాంటి ఏ పరికరం అయినా కలిగి ఉంటే అనుమతించరు. ఇదేంటీ పెద్ద విషయం అనుకుంటే.. పలు పరీక్ష కేంద్రాల్లో గతంలో సెల్‌ఫోన్ల వల్ల డీక్వాలిఫికేషన్‌కు గురైన ఉదంతాలు వందలే ఉన్నాయి.

### అభ్యర్థులు వెంట తీసుకురావాల్సినవి

అడ్మిట్ కార్డ్ రెండు ప్రింట్ కాపీలు
2 పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు
1 పోస్ట్‌కార్డ్ సైజు ఫోటో
ఫోటోతో ఉన్న ఒరిజినల్ ఐడీ (ఆధార్/పాన్/డ్రైవింగ్ లైసెన్స్/రేషన్/పాస్‌పోర్ట్)
అలాగే, నడుము బెల్ట్‌లు, షూస్, గొలుసులు, చెవిపోగులు లాంటివి కూడా అనుమతించరు. సాధారణంగా హాఫ్ హ్యాండ్స్ షర్టు, పాదరక్షలుగా సాంప్రదాయమైన చెప్పుల్లే ఉత్తమం.

పరీక్షపై సెక్యూరిటీ చర్యలు కఠినంగా ఉండనున్నాయి. సీసీ కెమెరాలు, లైవ్ మానిటరింగ్ సిస్టమ్, పర్యవేక్షకుల గట్టి పర్యవేక్షణ ఉండనుంది. తప్పు జరిగితే మాఫీ ఉండదు. ఇంతమంది కలల భవిష్యత్తును ముద్రించే ఈ పరీక్షలో, వెనుకపడటం కన్నా ముందే చేరడం మంచిది. ఈ ఒక్క రోజు బాధ్యతగా ప్రవర్తించగలిగితే.. ఒక జీవితాన్ని వైద్య సేవలకు అంకితమిచ్చే దిశగా మలచుకోగలగడం ఖాయం.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన

## సత్తుపల్లి నియోజకవర్గంలో ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి పర్యటన

**సత్తుపల్లి - మహా:** నియోజకవర్గంలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి శుక్రవారం పర్యటించారు. తొలుత పెనుబల్లి మండలం ముత్తగూడెం గ్రామంలో రూ. 9లక్షల ఎంపీ ల్యాడ్స్ నిధులతో చేపట్టే సీసీ రోడ్డు నిర్మాణ పనులకు సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయితో కలిసి శంకుస్థాపన చేశారు. పనులను నాణ్యతగా సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. ఆ తర్వాత సత్తుపల్లి లోని జేవీఆర్ డిగ్రీ కళాశాలను సందర్శించారు. అక్కడ రూ. 37 లక్షలతో నిర్మించనున్న మరుగుదొడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.



**రూ. 95 లక్షల రూసా ఫండ్ పత్రం అందజేత**

సత్తుపల్లి లోని జేవీఆర్ కళాశాల అభివృద్ధి కోసం మంజూరైన రూసా ఫండ్ నిధులు రూ. 95 లక్షల మంజూరు పత్రాన్ని ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, ఎమ్మెల్యే మట్టా రాగమయి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్. గోపి, అధ్యాపక బృందానికి అందజేశారు. ఒక ప్రణాళిక ప్రకారం ఈ నిధులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆ తర్వాత ఎన్ సీసీ విద్యార్థులతో ఎంపీ మాట్లాడి అభినందించారు. ఈ కార్యక్రమంలో..: కాంగ్రెస్ సీనియర్ నాయకులు మట్టా దయానంద్, మండలాల బాధ్యులు, జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### చెక్కు అందజేసిన ఎంపీ

ఖమ్మం నగరంలోని జహీరాపూర్ కు చెందిన దార్ల శంకర్ కు హైదరాబాద్ లోని నిమ్స్ హాస్పిటల్ లో శస్త్ర చికిత్స నిర్వహించేందుకు ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి సిఫారసుతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఎల్ వోసీ చెక్కు మంజూరైంది. ఈ మేరకు రూ. 75 వేల చెక్కును శుక్రవారం తన నివాసం వద్ద లబ్ధిదారుకు ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా బాధితుడి కుటుంబ సభ్యులు ఎంపీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు సూరంపల్లి రామారావు, కొప్పుల చంద్రశేఖర్, సేవాదళ్ బాధ్యులు షేక్ జానీ, పలువురు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



# విద్యుత్ భద్రతా వారోత్సవాలు ప్రారంభం

**ఖమ్మం, మే 2,మహా:** తెలంగాణ రాష్ట్ర విద్యుత్ పంపిణీ సంస్థ %–% నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ ఖమ్మం సర్కిల్ పరిధిలో మే 1వ తేదీ నుంచి 7వ తేదీ వరకు "విద్యుత్ భద్రతా వారోత్సవాలు" జరుపుకుంటున్నట్లు సూపరింటెండింగ్ ఇంజనీర్ ఇనుగుర్తి శ్రీనివాసాచారి తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యుత్ ప్రమాదాల నివారణకు సామాజిక అవగాహన పెంచే లక్ష్యంతో విస్తృత ప్రచారం చేపడుతున్నామని ఆయన వెల్లడించారు.

### జాగ్రత్తలు పాటించాలి - సూచనలు ఇవే

- తెగిపోయిన, వదులుగా వేలాడుతున్న విద్యుత్ తీగలను తాకవద్దు.
- వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలి.
- ఇనుప దండెములకు విద్యుత్ ప్రసారం చెందే ప్రమాదం ఉందని, ప్లాస్టిక్ దండెములను ఉపయోగించాలని సూచించారు.
- ఇంటి వద్ద రేకులకు విద్యుత్ తగలకుండా చూడాలి.
- పశువులను మేతకు తీసుకెళ్తూ ట్రాన్స్‌ఫార్మర్‌ల దగ్గరికి వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలి.
- సెల్‌ఫోన్ ఛార్జింగ్ సమయంలో తడి చేతులతో ఉపయోగించకూడదు.
- ఇనుప కూలర్లు వాడేటప్పుడు మోటార్లు, వైరింగ్ నాణ్యతతోపాటు పిల్లలకు దూరంగా ఉంచాలి. ప్లాస్టిక్ కూలర్లు మంచివని సూచించారు.
- విద్యుత్ షాక్ వచ్చినవారిని కర్రల వంటి విద్యుత్ ప్రవహించని వస్తువులతో మాత్రమే వేరుచేయాలి.
- ఎర్తింగ్ లేని మోటార్లు, ఫుట్ వాల్వులు, స్టార్టర్లను తాకకూడదు. ఎర్తింగ్ తప్పనిసరిగా చేయించుకోవాలి.
- విద్యుత్ పనులను అర్హత కలిగిన ఎలెక్ట్రిషియన్ ద్వారా మాత్రమే చేయించుకోవాలి.

# నీట్ పరీక్షలకు బందోబస్తు

## కమిషనర్ సునీల్ దత్

**ఖమ్మం, మే 2,మహా:** మే 4వ తేదీన ఖమ్మం కమిషనరేట్ పరిధిలో నిర్వహించనున్న నీట్ (యూ జి) %-% 2025 ప్రవేశ పరీక్షల నేపథ్యంలో, పోలీసు కమిషనర్ సునీల్ దత్ వివరించారు. ఈ పరీక్ష సమయంలో భారతీయ నాగరిక సురక్షా సంహితలోని 163వ సెక్షన్ అమలు చేయబడనున్నది. మధ్యాహ్నం 12:00 గంటల నుంచి రాత్రి 8:00 గంటల వరకు ఈ సెక్షన్ అమలులో ఉంటుందని చెప్పారు. ఈ ప్రకటన ప్రకారం, పరీక్షా కేంద్రాల పరిసరాల్లో 200 మీటర్ల పరిధిలో ఐదుగురికి మించి గుంపులుగా ఉండరాదు. అలాగే, సభలు, సమావేశాలు, ర్యాలీలు, ప్రచారాలు, మైకులు, డీజేలతో ఊరేగింపులు, దర్నాలు నిర్వహించడం నిషేధించబడింది. పరీక్ష సమయంలో ఇంటర్నెట్ సెంటర్లు, జిరాక్స్ షాపులు, స్టేషనరీ దుకాణాలు మూసివేయాలని సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయబడుతోందని, ట్రాఫిక్ పోలీసుల ద్వారా ట్రాఫిక్ వ్యవస్థ సజావుగా అమలు చేయబడుతుందని తెలిపారు. పోలీసు బృందాలు, నిఘా చర్యలు కూడా తీసుకుంటున్నట్లు చెప్పారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలియజేశారు. నిబంధనలు ఉల్లంఘించినపక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

### పరీక్షా కేంద్రాలు

1. ఎస్ఆర్ బీజీఎన్ఆర్ డిగ్రీ కళాశాల, ఎన్టీఆర్ సర్కిల్, ఇల్లందు రోడ్డు, ఖమ్మం
2. ప్రభుత్వ హై స్కూల్, శాంతి నగర్, చర్చి కంపౌండ్, మిషన్ హాస్పిటల్ సమీపంలో, ఖమ్మం
3. ప్రభుత్వ హై స్కూల్, ఎన్ఎస్సి కాలనీ, ఎన్ఎస్టి రోడ్, నిర్మల్ హృదయ్ స్కూల్ సమీపంలో, ఖమ్మం
4. ప్రభుత్వ మహిళ డిగ్రీ కాలేజ్, రాధాకృష్ణ బ్లాక్, రైల్వే స్టేషన్, ఖమ్మం
5. యూనివర్శిటీ పిజి కాలేజ్ ఫర్ ఉమెన్, ఎన్టీఆర్ సర్కిల్, ఇల్లందు రోడ్డు, ఖమ్మం
6. కేంద్రీయ విద్యాలయం, కరుణగిరి సమీపంలో, పోలేపల్లి, ఖమ్మం రూరల్

ఈ ప్రకటన ప్రజలకు, విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు పరీక్షలు జరుగుతున్న సమయంలో సంబంధిత నిబంధనలు పాటించాలని కోరుతూ, క్రమశిక్షణతో పరీక్ష నిర్వహణను గ్యారంటీ చేయడానికి చర్యలు తీసుకున్నట్లు పేర్కొంది. పోలీసు బృందాలు పూర్తి స్థాయిలో నిరంతర పరిశీలన చేస్తాయని, అవాంఛనీయ సంఘటనలను నివారించేందుకు తగినంత భద్రతా చర్యలు తీసుకుంటామని తెలిపారు.



# ఖమ్మాలో బీజేపీ భారీ బైక్ ర్యాలీ

## కులగణనకు మద్దతుగా ఖమ్మాలో ఉద్యమం

### సామాజిక న్యాయానికి కులగణన అవసరం
### బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు

**ఖమ్మం, మే 02,మహా:** కేంద్ర కేబినెట్ తీసుకున్న చారిత్రాత్మక కులగణన నిర్ణయానికి మద్దతు తెలిపేందుకు ఖమ్మా నగరంలో భారతీయ జనతా పార్టీ భారీ బైక్ ర్యాలీ నిర్వహించింది. ఈ ర్యాలీకి ప్రజల నుంచి విస్తృతమైన స్పందన లభించి, నగరంలోని వీధుల్లో ఉద్యమ శబ్దాలు గుప్పుమన్నాయి. భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు పిలుపు మేరకు, 100 మందికి పైగా మోటార్ బైకులు, వందలాది కార్యకర్తలు ఈ ర్యాలీలో పాల్గొన్నారు. జెండాలతో, నినాదాలతో గమనం చేసిన ఈ ర్యాలీ ఖమ్మా నగరాన్ని ఉత్సాహంలో ముంచెత్తింది. గ్యాంధీచౌక్ ఆంజనేయ స్వామి విగ్రహం వద్ద ప్రారంభమైన ఈ ర్యాలీ, చర్చికాంపౌండ్, వెంకటగిరి బ్రిడ్జి, బోనకల్ రోడ్, చెర్వుబజార్, జమ్మిబండ, జడ్పీ సెంటర్, వైరా రోడ్, గట్టయ్య సెంటర్ మీదుగా సాగి, చివరగా జిల్లా బీజేపీ కార్యాలయంలో ముగిసింది.

#### సామాజిక న్యాయానికి కులగణన అవసరం

భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు ఈ సందర్భంగా మాట్లాడుతూ, "దేశంలోని అన్ని సామాజిక వర్గాల ప్రగతికి కులగణన అత్యవసరం. సామాజిక న్యాయం సాధించాలంటే, ప్రజల నిజమైన పరిస్థితిని గణాంకాల రూపంలో తెలుసుకోవడం అత్యంత అవసరం" అని పేర్కొన్నారు. "ఈ చారిత్రాత్మక నిర్ణయం తెలంగాణ ప్రభుత్వానికి అభ్యంతరమైనది. అయితే మేము ప్రజలపక్షంగా నిలుస్తాం. ఈ గణన ద్వారా విద్య, ఉపాధి, సంక్షేమ పథకాలు అన్నింటిలోనూ సమతుల్యత సాధించవచ్చు" అని ఆయన అన్నారు.




#### ప్రజాస్వామ్య ధ్వజం: బైక్ ర్యాలీ ఉత్సాహం

ఈ ర్యాలీలో విద్యార్థులు, యువత, మహిళలు, వృద్ధులు అందరూ పాల్గొని, తమ ఉత్సాహంతో బీజేపీ శక్తిని ప్రజల ముందుకు తీసుకెళ్లారు. ర్యాలీ సాగే ప్రతి ప్రాంతంలో స్థానిక ప్రజలు కార్యకర్తలను హర్షంగా స్వాగతించారు. "కులగణనకు మద్దతు!", "మోడీ హయాంలో సామాజిక న్యాయం!", "అవగాహనతో అభివృద్ధి!" వంటి నినాదాలతో ర్యాలీ కొనసాగింది. ఖమ్మా నగరంలో ఈ ర్యాలీ బీజేపీ ఉత్సాహాన్ని మరియు ప్రజలతో అనుబంధాన్ని చాటివేసింది.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సన్నీ ఉదయ ప్రతాప్, ఇవి రమేష్ , నున్న రవికుమార్, అల్లిక అంజయ్య ,మంద సరస్వతి , జ్వాల నరసింహ గౌడ్,వీరు టేకుమట్ల ,ఆర్ వి ఎస్ యాదవ్, మాధవ్ , వేల్పుల సుధాకర్ ఖమ్మం అసెంబ్లీ, మండల అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.



# ఆపరేషన్ కగార్ నిలిపేయండి

## ఖమ్మంలో మానవహారం.. అఖిలపక్షాల ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వానికి శాంతి చర్చల డిమాండ్



**ఖమ్మం, మే 02, మహా:** మధ్యభారత అడవుల్లో కొనసాగుతున్న ఆపరేషన్ కగార్ పేరిట ఆదివాసులపై దాడులను నిరసిస్తూ ఖమ్మం అంబేద్కర్ చౌరస్తాలో మే 2న మానవహారం నిర్వహించారు. అఖిలపక్ష రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు, హక్కుల సంఘాల ఆధ్వర్యం లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రముఖ నాయకులు, మేధావులు, ప్రజాస్వామిక వాదులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, "ఆదివాసుల భూములు, సంపదల కోసం కేంద్ర ప్రభుత్వం విదేశీ, దేశీయ కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా చర్యలు తీసుకుం టోంది. ఆదివాసులపై సైనిక దాడులు రాజ్యాంగ విరుద్ధం. మావోయిస్టులతో శాంతిచర్చలకు మేము సిద్ధమన్నా కేంద్రం స్పందించక పోవడం నిరంకుశ పాలనకు నిదర్శనం" అని తెలిపారు. ఈ కార్యక్రమం లో సిపిఎం, సిపిఐ, బిఆర్ఎస్, కాంగ్రెస్, ఆప్, టీజేఎస్, ప్రజా సంఘాలు, విద్యార్థి, మహిళా సంఘాల నాయకులు, జర్నలిస్టులు పాల్గొన్నారు. ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.



# అసాధ్యాలను సుసాధ్యం చేయడం మోడీకే సాధ్యం

## బిజెపి ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు



**ఖమ్మం, మే 2, మహా.** అసాధ్యాలను సుసాధ్యం చేయడం కేవలం ప్రధాని నరేంద్ర మోడీకే సాధ్యమని, ఇప్పటికే అయోధ్య, కాశ్మీర్, మహిళా బిల్లు, 370 యాక్ట్ తదితర విషయాల్లో చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్న మోడీ ఇప్పుడు కుల గణనకు శ్రీకారం చుట్టబోతున్నారని భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు పేర్కొన్నారు. జనగణనలో భాగంగా కుల గణనను కూడా నిర్వహించాలని కేంద్ర కేబినేట్ నిర్ణయించిన సందర్భంగా కేంద్రానికి ధన్యవాదాలు తెలుపుతూ ఖమ్మం నగరంలో భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు నేతృత్వంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. తొలుత గాంధీచౌక్‌లోని ఆంజనేయస్వామి విగ్రహం వద్ద నుండి ప్రారంభమైన బైక్‌ర్యాలీ గాంధీచౌక్, వెంకటగిరి బ్రిడ్జి, చర్చికాంపౌండ్, బోనకల్ క్రాస్‌రోడ్డు, జమ్మిబండ, జడ్పీసెంటర్, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి, కృషి భవన్ చౌరస్తా, గట్టయ్య సెంటర్ మీదుగా బిజెపి జిల్లా కార్యాలయం వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర ఎగ్జిక్యూటీవ్ సభ్యులు సన్నె ఉదయ్ ప్రతాప్, ఇవి.రమేష్, ఖమ్మం అసెంబ్లీ ఇన్‌చార్జ్ అల్లిక అంజయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి నున్నా రవి కుమార్, రాష్ట్ర ఓబీసీ మోర్చా ఎగ్జిక్యూటీవ్ సభ్యులు జ్వాలా నర్సింహారావు, జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# వేగవంతంగా దాన్యాన్ని కొనుగోలు చేస్తాం

## అగ్రికల్చర్ ఏఓ రామడుగు వాణి..





**కూసుమంచి, మే 2, మహా:** దాన్యం కొనుగోలు కేంద్రాలలో ఇప్పటికి నిలువ ఉన్న ధాన్యంను మొత్తం వేగవంతంగా కొనుగోలు చేస్తామని, అవసరం అయితే ఇప్పుడు కాంటాలు పెట్టి మిల్లర్లకు ధాన్యంను తరలిస్తామని అగ్రికల్చర్ ఏఓ రామడుగు వాణి హామినిచ్చారు. కూసుమంచి మండలం కేశ్వాపురం పంచాయతీ శివారు చింతలతండా వద్ద ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో అకాల వర్షం కారణంగా ధాన్యం తడిసినట్లు సమాచారం తెలుసుకున్న అగ్రికల్చర్ ఏఓ రామడుగు వాణి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. రైతులతో మాట్లాడారు.తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇప్పుడున్న హమాలీలకు తోడుగా మరీ కొంత మంది హమాలీలను నియమించి దాన్యం కొనుగోలును త్వరితగతిన పూర్తి చేస్తామని, రైతులు కొద్దిగా సంయమనం పాటించాలని కూసుమంచి మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి తెలుపారు. ఈ సందర్బంగా అక్కడ తడిసిన దాన్యాన్ని పరిశీలించారు. అనంతరం రైతులతో మాట్లాడుతూ... ప్రస్తుతం తడిసిన ధాన్యాన్ని, తడవకుండా ఉన్న ధాన్యాన్ని కుప్పనుండి వేరుచేసి 17 శాతం లోపు తేమ ఉన్న ధాన్యాన్ని కాంటలు వేయించుకోవాలని సూచించారు. తడిసిన ధాన్యన్ని లీటరు నీటికి 50 గ్రాముల ఉప్పు నీటిని కలిపి పిచికారి చేసి ఆరబెట్టిన పిదప ధాన్యాన్ని అమ్ముకోవాలని అన్నారు. వాతావరణం మార్పుతో గురువారం రాత్రి గాలి దుమారం, వర్షం వచ్చిందని, ముందు జాగ్రత్త చర్యగా 25 టార్ఫలిన్ పట్టాలు సరఫరా చేశామని కానీ సొసైటీ సిబ్బంది ఏ ఒక్క రైతుకు అందజేయకపోవడం విచారమని, ఇలా నిర్లక్ష్యం వహిస్తే సాహించేది లేదని హెచ్చరించారు. వ్యవసాయ అధికారి వాణి వెంట చెగోమ్మ సొసైటీ సి ఈ ఓ రామకృష్ణ, సిబ్బంది రమేష్,రైతులు పాల్గొన్నారు.

# విపత్తు నష్ట నివారణకు ముందస్తు కార్యాచరణ

## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**ఖమ్మం, మే -2, మహా:** విపత్తుతో ఆస్తి, ప్రాణ నష్టం వాటిల్లకుండా ముందస్తు కార్యాచరణ ప్రణాళికా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పోలీస్ కమీషనర్ సునీల్ దత్ తో కలిసి, విపత్తు నిర్వహణపై రెవెన్యూ, ఇర్రిగేషన్, పంచాయతీ రాజ్, మునిసిపల్ తదితర శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. రాబోయే వర్షాకాలంలో భారీ వర్షాలు, వరదల పట్ల ముందస్తు సన్నద్ధతపై కలెక్టర్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, విపత్తుల పట్ల ముందస్తు ఏర్పాట్లతో అధికారులు హెడ్ క్వార్టర్స్ లో ఉంటూ, సన్నద్ధంగా ఉండాలన్నారు. సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి ప్రజలకు కష్టం కలగకుండా జాగ్రత్తలు చేపట్టాలన్నారు. వర్షాలు వచ్చినప్పుడు ముంపు ప్రాంతాలు, ప్రమాదకర నీటి వనరుల పట్ల ముందస్తుగా మ్యాపింగ్ చేసుకొని తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మండల,మునిసిపాలిటీ స్థాయిలో వారి, వారి పరిధిలో ఎక్కడ ప్రజలకు ఇబ్బందులు కలుగుతాయో గుర్తించి, వాటిని సరిదిద్దాలన్నారు. శిథిలావస్థకు చేరిన ఇండ్లలో ఉన్న వారిని ముందురోజు సురక్షిత ప్రాంతానికి చేర్చాలని, ఇందుకు ప్రతి గ్రామంలో ఒక భవనాన్ని గుర్తించి సిద్ధంగా ఉంచాలన్నారు. ప్రతి మురికికాల్వను ప్రారంభం నుండి తుది వరకు పరిశీలించి, పడ్డ వర్షం బయటకు వెళ్తుందా చూడాలని, ప్రతి మురికికాల్వకు డిసిల్టింగ్ చేసి, ఎక్కడా నీరు ఆగకుండా వుండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆపద మిత్ర క్రింద యువతి, యువకులను గుర్తించి విపత్తు నిర్వహణపై శిక్షణ ఇచ్చినట్లు, జిల్లాలో గ్రామీణ ప్రాంతాల్లో 139, పట్టణ ప్రాంతాల్లో 161 మంది యువతను ఆపద మిత్ర క్రింద ఎంపిక చేసి 10 రోజుల క్లాస్ రూమ్ శిక్షణ, క్షేత్ర శిక్షణ ఇచ్చి, వైద్య పరీక్షలు చేపట్టి వారికి ఫిట్ నెస్ పరీక్షలు చేసి, జీవిత భీమ చేయించినట్లు తెలిపారు. గ్రామ స్థాయి నుండిఅధికారులు, ఆపదమిత్ర, ఫిషర్ మెన్, ఈతగాళ్లతో వాట్సాప్ గ్రూప్ ఏర్పాటుచేసి సమాచారం అందిపుచ్చుకొనేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో జెడ్పి సిఇఓ దీక్షా రైనా, డిఆర్డీవో సన్యాసయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## జన,కుల గణన నిర్ణయం చరిత్రాత్మకం



**కూసుమంచి, మే 2, మహా:** స్వాతంత్ర్యం వచ్చాక మొదటి సారి ఎన్డీఏ ప్రభుత్వం ప్రధాని మోడీ నేతృత్వంలో జరిగిన కేబినెట్ సమావేశంలో  జన, గణన కుల గణన ఒకేసారి చేయాలి అని నిర్ణయం తీసుకోవటం  ప్రజాస్వామ్య భారత దేశ చరిత్ర లో ఒక మైలు రాయి గా నిలిచిపోతుందని, ఇది చరిత్రాత్మకం అవుతుందన్నారు. పేదల, వెనుక బడిన కులాల అభివృధికి కుల గణన చేపట్టడం భారతీయ జనతా పార్టీ కు వెనుకబడిన కులాల అభివృద్ధి పట్ల ఉన్న చిత్తశుద్ధి తెలియచేస్తుంది. దశాబ్దాల కాలం పాటు దేశాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ ఏనాడూ కూడ వెనుకబడిన కులాల పట్ల శ్రద్ధ తీసుకపోగా, వారిని అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంచింది. గత దశాబ్దాల కాలంలో కాంగ్రెస్ పార్టీ వెనుకబడిన కులాల ను కేవలము ఓటు బ్యాంకు గా మాత్రమే ఉపయోగించుకొని, వారి సంక్షేమం ను విస్మరించిందన్నారు. దశాబ్దాల కాలం పాటు పరిపాలించిన కాంగ్రెస్ పార్టీ కు ఏనాడూ కూడ కుల గణన చేయాలనీ ఆలోచన రాకపోవటం కాంగ్రెస్ పార్టీ కు వెనుకబడిన కులాల మీద ఉన్న ప్రేమను మరియు చిత్తశుద్ధి తెలియచేస్తుంది. త్వరలో జరగబోయే స్థానిక ఎన్నికలలో ప్రజలు ముఖ్యంగా వెనుకబడిన తరగతుల ప్రజలు తగిన బుద్ధి చెప్పటానికి సిద్ధంగా ఉన్నారు.

## 53వ డివిజన్ లో చలివేంద్రం ప్రారంభం



**ఖమ్మం - మహా:** ఖమ్మం గట్టయ్య సెంటర్ లో భారతీయ జనతా పార్టీ 53వ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ శ్రీలత , ఖమ్మం టూ టౌన్ అధ్యక్షులు వెంకటనారాయణ యాదవ్ సమక్షంలో మండుతున్న ఎండలకు ప్రయాణికుల మరియు 53వ డివిజన్ ప్రజల దాహం తీర్చేందుకు ఏర్పాటు చేస్తున్నటువంటి చలివేంద్రాన్ని జిల్లా బీజేపీ అధ్యక్షులు నెల్లూరికోటేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు . ఈ కార్యక్రమంలో గోవిందరావు , పెరుగు వెంకటరమణ , సన్నే ఉదయ ప్రతాప్ , అల్లిక అంజయ్య , నున్న రవి , ఈవి రమేష్ , మంద సరస్వతి , మేకల నాగేందర్ , వేల్పుల సుధాకర్ , వీరవెల్లి రాజేష్ , రవి రాథోడ్ , శ్యామ్ రాథోడ్ , తాజనత  భద్రం , గుత్తా వంశీ కుమిలి శీను , కొనతం లక్ష్మణ్ , గడిల నరేష్ , మారుతి వీరభద్ర ప్రసాద్ , అనిత , విజయ రెడ్డి , 2 టౌన్ నాయకులు డివిజన్ ప్రజలు , పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కష్టపడిన వారికే పదవులు



**సత్తుపల్లి - మహా:** కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసే వారికి కచ్చితంగా మంచి పదవులు లభిస్తాయని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు. శుక్రవారం సత్తుపల్లి లోని ఎంఆర్ గార్డెన్ లో నిర్వహించిన సత్తుపల్లి నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథి గా హాజరయ్యారు. సభా ప్రాంగణం వద్ద కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. సభ ప్రారంభానికి ముందు పహాల్గామ్ తీవ్ర వాదుల దాడిలో మృతి చెందిన వారికి మౌనం పాటించారు.  పార్టీ సంస్థాగత నిర్మాణం ఇన్ చార్జ్ నాయిని రాజేందర్ రెడ్డి, సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ లతో కలిసి ఎంపీ రఘురాం రెడ్డి ప్రసంగించారు. గ్రామ, మండల స్థాయి నుంచి నాయకులు, కార్యకర్తలు మరింత ఉత్సాహంగా పనిచేయాలని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ ఆధ్వర్యంలో సంక్షేమ, అభివృద్ధి పాలన నడుస్తోందని  చెప్పారు. కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, సత్తుపల్లి నియోజకవర్గ  ఇన్ చార్జ్ బత్తిని శ్రీనివాస్, కో ఆర్డినేటర్ అనిల్, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్ర శేఖర్ పాల్గొన్నారు.

## ఎంపీ వద్దిరాజుకు ఆహ్వానం



**ఖమ్మం - మహా:** మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం కల్వల గ్రామానికి చెందిన శ్రీకంఠమహేశ్వర స్వామి-సురమాంబదేవి విగ్రహ ప్రతిష్ఠ కమిటీ,గౌడ సంఘం ప్రముఖులు రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛమిచ్చి శాలువాతో సత్కరించారు.శ్రీశ్రీశ్రీ కంఠమహేశ్వర స్వామి-సురమాంబదేవిల విగ్రహ ప్రతిష్ఠ, కళ్యాణోత్సవం సందర్భంగా ఈనెల 4వతేదీ నుంచి 9 వరకు తమ గ్రామంలో జరిగే కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా హాజరు కావలసిందిగా కోరుతూ ఎంపీ రవిచంద్రకు గౌడ సంఘం ప్రముఖులు ఆహ్వాన పత్రికను అందజేశారు.

## ఎంపీకు అమెరికా ఆహ్వానం

**ఖమ్మం - మహా:** గ్లోబల్ మున్నూరుకాపు అసోసియేషన్ ఆధ్వర్యాన ఈ ఏడాది ఆగస్టులో అమెరికాలో జరిగే మహాసభకు ముఖ్య అతిథిగా హాజరు కావలసిందిగా రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను ఆహ్వానించారు.ఎంపీ రవిచంద్రను అసోసియేషన్ వ్యవస్థాపక సభ్యులు, కన్వీనర్ సంగని రజనీకాంత్ పటేల్ ,మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండా దేవయ్య పటేల్,మున్నూరుకాపు జర్నలిస్టుల ఫోరం వ్యవస్థాపక అధ్యక్షుడు కొత్త లక్ష్మణ్ పటేల్ తదితరులు శుక్రవారం మధ్యాహ్నం కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ప్రపంచ వ్యాప్తంగా పలు దేశాలలో నివసిస్తున్న, స్థిరపడిన మున్నూరుకాపు ప్రముఖులందరిని ఒకే వేదిక మీదకు తీసుకువచ్చేందుకు గాను ఈ ఏడాది ఆగస్టు 30,31వ తేదీలలో అమెరికాలోని లీస్ బర్గులో మహాసభ నిర్వహిస్తున్నట్లు రజనీకాంత్ తెలిపారు.లీస్ బర్గ్ వీఏ 20176,లైమ్ స్టోన్ స్కూల్ రోడ్డులో ఉన్న డ్రోమవాళ్ల ఫామ్ 14980లో జరిగే మహాసభ సందర్భంగా వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు,పలు అంశాలపై చర్చించనున్నామని రజనీకాంత్ ఎంపీ వద్దిరాజుకు వివరించారు.

## కాంగ్రెస్ సంస్థాగత సమావేశం

**వైరా - మహా:** వైరా నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు సంస్థాగత నిర్మాణ దిశగా స్పష్టమైన మార్గదర్శనం కల్పిస్తూ, విస్తృత స్థాయిలో నిర్వహించాల్సిన కార్యక్రమాలపై అవగాహన కల్పించే సన్నాహక సమావేశం శుక్రవారం వైరా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశానికి గౌరవ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఖమ్మం పార్లమెంట్ సభ్యులు శ్రీ రామసహాయం రఘురాం రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర స్థాయి అబ్జర్వర్, వరంగల్ వెస్ట్ శాసనసభ్యులు గౌరవ శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి, రాష్ట్ర కోఆర్డినేటర్ బత్తిని శ్రీనివాస్, పులి అనిల్ కుమార్, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.



FOLLOW: @ANNTELUGU
3-5-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# భూభారతితోనే సమస్యల పరిష్కారం

## సమాచార పౌరసంబంధాల శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

## మే నెల చివరి వరకు ప్రతి దరఖాస్తు క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలి



**ఖమ్మం, మే -2, మహా:** భూ భారతి చట్టం రూల్స్ ప్రకారం ప్రజల నుండి వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖామాత్యులు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు, సిసిఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్ లతో కలిసి భూ భారతి చట్టం, రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారం, ఇందిరమ్మ ఇండ్లు, నీట్ యు.జి. ప్రవేశ పరీక్షల నిర్వహణపై జిల్లా కలెక్టర్లు, రెవెన్యూ డివిజన్ అధికారులు, తహసీల్దార్లు, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పైలెట్ ప్రాజెక్టు క్రింద చేపట్టిన 4 మండలాల్లో రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యలపై ప్రజల నుంచి 12 వేల 759 దరఖాస్తులు వచ్చాయని, భవిష్యత్తులో జరిగే రాష్ట్ర వ్యాప్త రెవెన్యూ సదస్సులలో ఎక్కువ మొత్తంలో దరఖాస్తులు వచ్చే అవకాశం ఉందని అన్నారు. గ్రామాల్లో ప్రజల వద్దకు వెళ్లి సమస్యలు పరిష్కరిస్తే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని అన్నారు. భూ భారతి చట్టంలో దరఖాస్తు చేసుకునే సమయంలో సరిగ్గా దరఖాస్తు నమోదు అయ్యేలా హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రభుత్వ భూములలో పొజిషన్ ఉన్న రైతుల దరఖాస్తులు క్షుణ్ణంగా పరిశీలించాలని, భూమి లేని నిరుపేదలు పోజిషన్ లో ఉంటే వారికి పట్టాలు ఇచ్చేందుకు ముఖ్యమంత్రితో చర్చించి సానుకూలంగా నిర్ణయం తీసుకుంటామని మంత్రి తెలిపారు. పట్టాలు ఉండి పొజిషన్ లో లేని దరఖాస్తులను కూడా పరిశీలించాలని అన్నారు. హై కోర్టు నుంచి అనుమతి రాగానే సాదా బైనామా దరఖాస్తులు పరిష్కారం చేయాలని, దీనికి అవసరమైన కార్యాచరణ పూర్తి చేయాలని మంత్రి సూచించారు. భూ సర్వేకు సంబంధించిన సమస్యలు, ఆర్.ఎస్.ఆర్. ఎక్సెస్ సమస్యలు పరిష్కరించాలని, భూ సేకరణ క్రింద ప్రభుత్వం సేకరించిన భూముల రికార్డులు అప్ డేట్ చేయాలని మంత్రి కలెక్టర్ లను ఆదేశించారు. మే నెల చివరి వరకు రెవెన్యూ సదస్సులో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి తప్పులు లేకుండా పరిష్కారం చూపాలని మంత్రి తెలిపారు. పైలట్ ప్రాజెక్టు జిల్లాలు మినహాయించి మిగిలిన జిల్లాలలో ఒక మండలాన్ని పైలట్ గా తీసుకొని గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూ సమస్యలపై ప్రజల నుంచి దరఖాస్తులు తీసుకొనుటకు చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు. అటవీ భూముల వివాదాల పరిష్కారానికి కూడా కృషి చేయాలని అన్నారు. ఈ వీడియో సమావేశంలో ఎస్డీసి ఎం. రాజేశ్వరి, ఆర్డీఓలు నరసింహా రావు, ఎల్. రాజేందర్, హౌసింగ్ ఈ.ఈ. భూక్యా శ్రీనివాస్, డీపీఓ ఆశాలత, ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాసులు, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, నేలకొండపల్లి మండల తహసీల్దార్ వెంకటేశ్వర్లు, అధికారులు పాల్గొన్నారు.

# కుల గణన నిర్ణయం అద్భుతం



**తల్లాడ, మే, 2( మహా):** మాట ఇచ్చి మాదిగలకు న్యాయం చేసిన ఘనత, ఒక బీజేపీ పార్టీది, ఎస్సీలకు, ఏబిసిడి వర్గీకరణ చేసి, మాట నిలబెట్టుకున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ. స్వాతంత్ర్యం వచ్చాక మొదటి సారి ఎన్డీఏ ప్రభుత్వం ప్రధాని మోడీ నేతృత్వంలో జరిగిన కేబినెట్ సమావేశంలో జన, గణన కుల గణన ఒకేసారి చేయాలి అని నిర్ణయం తీసుకోవటం ప్రజాస్వామ్య భారత దేశ చరిత్ర లో ఒక మైలు రాయి గా నిలిచిపోతుందని, ఇది చరిత్రాత్మకం అవుతుందన్నారు. పేదల, వెనుక బడిన కులాల అభివృధికి కుల గణన చేపట్టడం భారతీయ జనతా పార్టీ కు వెనుకబడిన కులాల అభివృద్ది పట్ల ఉన్న చిత్తశుద్ది తెలియచేస్తుంది. దశాబ్దాల కాలం పాటు దేశాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ ఏనాడూ కూడ వెనుకబడిన కులాల పట్ల శ్రద్ద తీసుకపోగా, వారిని అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంచింది.గత దశాబ్దాల కాలంలో కాంగ్రెస్ పార్టీ వెనుకబడిన కులాల ను కేవలము ఓటు బ్యాంకు గా మాత్రమే ఉపయోగించుకొని, వారి సంక్షేమం ను విస్మరించిందన్నారు. దశాబ్దాల కాలం పాటు పరిపాలించిన కాంగ్రెస్ పార్టీ కు ఏనాడూ కూడ కుల గణన చేయాలనీ ఆలోచన రాకపోవటం కాంగ్రెస్ పార్టీ కు వెనుకబడిన కులాల మీద ఉన్న ప్రేమను మరియు చిత్తశుద్ది తెలియచేస్తుంది.

# కొత్తపల్లి గ్రామపంచాయితీ భవన నిర్మాణానికి ప్రభుత్వ స్థలం కేటాయించాలి



**చర్ల, మహా:** మండలంలోని కొత్తపల్లి గ్రామపంచాయతీ కార్యాలయ నిర్మాణానికి ప్రభుత్వ స్థలం కేటాయించాలని ప్రభుత్వాన్ని రెవిన్యూ అధికారులను బీఎస్పీ పార్టీ చర్ల మండల అధ్యక్షుడు కొండా కౌశిక్ డిమాండ్ చేశారు. ఆ పంచాయతీలో కాంగ్రెస్ పార్టీ సర్పంచులుగా పరిపాలన పంచాయతీలోని సమస్యలు పరిష్కరించడంలో గెలిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పూర్తిగా విఫలమైందని విమర్శించారు. కనీసం పంచాయతీ కార్యాలయానికి ప్రభుత్వ భూమిని కెటాయించలేదన్నారు. కొత్తపల్లి పంచాయతీ పరిధిలో ప్రభుత్వ భూమి ఉన్నదని తక్షణమే ప్రజల అవసరాల రీత్యా పరిపాలన అవసరాల రీత్యా ఆ ప్రభుత్వ భూమిని గుర్తించి పంచాయతీ కార్యాలయానికి కేటాయించాలని పత్రికా ప్రకటనలో డిమాండ్ చేశారు.లేనియెడల బహుజన్ సమాజ్ పార్టీ నుండి ఉద్యమిస్తామని హెచ్చరించారు. కొత్తపల్లి పంచాయతీ ప్రజలు ఆలోచన చేయాల్సిన అవసరం ఉందని బహుజన సమాజ్ పార్టీకి ఆ పంచాయతీలో అధికారం ఇస్తే ఖచ్చితంగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం బీఎస్పీ పని చేస్తుందని పంచాయతీ కార్యాలయ నిర్మాణానికి బిఎస్పి కృషి చేస్తుందని అన్నారు. బహుజన జాతులైన ఎస్సీ, ఎస్టీ బీసీలు ఐక్యం కావాలని తద్వారా బహుజన రాజ్యాధికారం తెలుసుకోవాలని అందుకోసమని బీఎస్పీని ప్రజలు ఆదరించాలని కోరారు.

# దళారులను నమ్మి మోసపోకండి



**మహా భద్రాచలం:** రాజీవ్ యువ వికాసం దరఖాస్థుల పరిశీలన పారదర్శకంగా జరుగుతుందని, అర్హులైన లబ్దిదారులకు పథకం వర్తింపజేయడం జరుగుతుందని, దళారులను నమ్మి యువత మోసపోవద్దని భద్రాచలం ఎం పి డి ఓ నారాయణ ఒక ప్రకటనలో కోరారు. భద్రాచలం మండల పరిధిలో మొత్తం 2004 దరకాస్తులు వచ్చాయని అన్నారు. శుక్రవారం తొమ్మిది బ్యాంక్ల అధికారులతో సమావేశం నిర్వహించి లబ్దిదారుల ఎంపికపై చర్చించారు. సిబిల్ స్కోర్ ఆధారంగా లబ్దిదారుల ఎంపిక జరుగుతుందని తెలిపారు.

# ఆర్‌సిఓగా భాద్యతలు చేపట్టిన అరుణ కుమారి



**మహా భద్రాచలం:** ఖమ్మం రీజియన్ గురుకులాల సమన్వయ అధికారినిగా అరుణ కుమారి శుక్రవారం నాడు ఐటీడీఏ గురుకులం ఆర్ సి ఓ గా బాధ్యతలు స్వీకరించారు. ఐటీడీఏ కార్యాలయంలో గురుకులం ఆర్ సి ఓ గా పనిచేసిన నాగార్జున రావు మేడ్చల్ రంగారెడ్డి ఆర్ సి ఓ గా విధుల నుండి విడుదలై అరుణ కుమారికి బాధ్యతలు అప్పగించారు. ఐటీడీఏ భద్రాచలం గురుకులం ఆర్సిఓగా బాధ్యతలు స్వీకరించిన అరుణకుమారి, బదిలీ అయిన ఆర్ సి ఓ నాగార్జున రావు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ మరియు సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజును తమ ఛాంబర్లలో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం పిఓ మరియు సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ వారిని అభినందించారు.

# పట్టుదలతో చదివి ఉన్నతస్థాయికి చేరాలి



మణుగూరు, మహాబీ మణుగూరు ఏరియాలోని సింగరేణి పాఠశాల పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను మణుగూరు ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామ్ చందర్ అభినందించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ 61 మంది విద్యార్థులకు గాను 59 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి 97% సాధించడం సంతోషంగా ఉందన్నారు. 552 మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచిన కే తేజశ్రీ ని,543 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచిన టి సాయి చరణ్ ను మరియు 500 లకు పైగా మార్కులు సాధించిన పదిమంది విద్యార్థులను అభినందించారు.మున్ముందు ఇంకా పట్టుదలతో చదివి ఉన్నత స్థాయికి చేరాలన్నారు. ఈ ఫలితాల సాధనకు కృషిచేసిన ప్రధానోపాధ్యాయురాలు మరియు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులను అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఎస్ రమేష్ విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ఆర్ కళ్యాణి,ఉపాధ్యాయులు ఎం కృష్ణ బాబు,రాజసింహ, లలిత, మమత, స్రవంతి పాల్గొన్నారు.

## బయ్యవరపు దర్గయ్యకు నివాళులర్పించిన ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురామిరెడ్డి



**తల్లాడ, మే, 2( మహా):** తల్లాడ మండలం లోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన బయ్యవరపు దర్గయ్య ఇటీవల మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువాళ్ళ దుర్గాప్రసాద్, జిల్లా కాంగ్రెస్ ఇంచార్జ్ నాయిని రాజేందర్ రెడ్డి హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేశారు. నివాళులర్పించిన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్మలపల్లి రమేష్, రాయల రాము, గోవిందు శ్రీనివాసరావు ట్రాక్టర్, గోపి గౌడ్ తదితరులు ఉన్నారు.

## రాహుల్ గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం



**కూసుమంచి, మే 2,మహా:** రాహుల్ గాంధీ పోరాట పలితమే కేంద్ర ప్రభుత్వం చేపట్టనున్న దేశవ్యాప్త జనగణన మరియు కులగణన అంటూ కూసుమంచి మండల కేంద్రంలో రాజీవ్ చౌక్ వద్ద రాహుల్ గాంధీ చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలాభిషేకం చేశారు. గౌరవ రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారి ఆదేశాల మేరకు, ఖమ్మం క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ తుంబురు దయాకర్ రెడ్డి, కూసుమంచి క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో కూసుమంచి మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరై రాజీవ్ చౌక్ లో సంబరాలు చేశారు. టపాసులు కాల్చి, రాజీవ్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ జనగణన తో పాటు కుల గణన చేయాలని రాహుల్ గాంధీ గారు దేశవ్యాప్తంగా పాదయాత్ర చేశారని తెలిపారు. ఈకార్యక్రమంలో సిడిసి చైర్మన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, ఆత్మ కమిటీ డైరెక్టర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు, మండల నాయకులు, యూత్ కాంగ్రెస్,గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పదోతరగతి విద్యార్థులకు అభినందన



**కూసుమంచి, మే 2, మహా:** కూసుమంచి ఉన్నత పాఠశాలలో పదో తరగతితో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు, ఎంఈవో రాయల వీరస్వామి, ఉపాధ్యాయులు అభినందించారు. శుక్రవారం పాఠశాలలో పదోతరగతి ఫలితాల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు పొందిన విద్యార్థులకు స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ.. పాఠశాలలో మొత్తం 132 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 117 మంది ఉత్తీర్ణత సాధించారన్నారు. 89శాతం నమోదైందన్నారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో అత్యధిక మార్కులు సాధించి ప్రథమ స్థానంలో సత్యనిస్సి 547, ద్వితీయ స్థానంలో దిపాన్విత-544 నిలవడం సంతోషంగా ఉందన్నారు. రెండు స్థానాలు కూసుమంచి ఉన్నత పాఠశాల సాధించిందన్నారు. తన్వి, సుహన, ప్రియాంకలు 500 పైగా మార్కులు సాధించారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బాబురావు,నాగరాజు, శ్రీనివాసరావు,జుబేదా, అనురాధ, అనిత, రిటైర్డు ఉపాధ్యాయులు వాచేపల్లి గురువారెడ్డి, సీఆర్పీలు వడ్లమూడి వెంకటేశ్వర్లు, ఎస్ కే జాఫర్, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## భాద్యతలు చేపట్టిన కిరణ్ కుమార్

**భద్రాద్రి కొత్తగూడెం, మే 2 (మనంప్రతినిధి):** ఈఎస్ఐసి సంస్థకు అడిషనల్ కమిషనర్ గా డెప్యుటేషన్ వెళ్ళి తిరిగి సింగరేణి సంస్థలో బాధ్యతలు చేపట్టిన అనంతరం సింగరేణి సంస్థ పదోన్నతి పై జనరల్ మేనేజర్(పర్సనల్) వెల్ఫేర్ అండ్ సిఎస్ఆర్ గా నియామకమైన జి.వి.కిరణ్ కుమార్ శుక్రవారం, సింగరేణి ప్రధాన కార్యాలయ జిఎం(పర్సనల్) వెల్ఫేర్ ఛాంబర్ నందు జిఎం(పర్సనల్) వెల్ఫేర్ అండ్ సిఎస్ఆర్ గా పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులు, సిబ్బంధి, సిఎంఓఏఐ ప్రతినిధులు మరియు గుర్తింపు మరియు ప్రాతినిధ్య సంఘం యూనియన్ నాయకులు జి.వి.కిరణ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేసి అభినంధనలు తెలిపారు.

# మే 5 రెవెన్యూ సదస్సులు నిర్వహణ

- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖా మాత్యులు పొంగులేటి
- మే నెల చివరి వరకు ప్రతి దరఖాస్తు క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలి
- భూ సేకరణ జరిగిన భూముల వివరాలు అప్ డేట్ చేయాలి
- నీట్ ప్రవేశ పరీక్ష నిర్వహణకు పటిష్ట కార్యాచరణ అమలు
- అర్హుల కు ఇందిరమ్మ ఇండ్ల పథకం కేటాయించాలి
- భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సులు , ఇందిరమ్మ ఇండ్ల, నీట్ పరీక్ష నిర్వహణపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి వర్యులు పొంగులేటి






**భద్రాద్రి కొత్తగూడెం, మే 2 (మనంప్రతినిధి):** భూ భారతి చట్టం రూల్స్ ప్రకారం ప్రజల నుండి వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖా మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖా మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, సిసిఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్ లతో కలిసి భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సులు, నీట్ ప్రవేశ పరీక్ష నిర్వహణ, ఇందిరమ్మ ఇండ్ల పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, ఈ నెల 5 నుంచి మే 20 వరకు పైలట్ ప్రాజెక్టు జిల్లాలు మినహాయించి మిగిలిన జిల్లా లలో ఒక మండలాన్ని పైలట్ గా తీసుకొని గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూ సమస్యల పై ప్రజల నుంచి దరఖాస్తులు తీసుకోవాలని మంత్రి సూచించారు. జూన్ 2 వరకు పైలట్ ప్రాజెక్ట్ క్రింద వచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి కృషి చేయాలని మంత్రి తెలిపారు.

## తప్పిదాల వల్లనే రైతులకు కష్టాలు తప్పట్లేదు



(మహా-కూసుమంచి): జిల్లా నుండి ముగ్గురు మంత్రులు ఉన్న, రైతుల కష్టాలు తీర్చడంలో వెనుకబడి ఉన్నారని తెలంగాణ%ఎ% రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు సుదర్శన్ రావు విమర్శించారు.

ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యం అకాల వర్షానికి ఆగమైపోయిందని, తడిసిన ధాన్యాన్ని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గురువారం రాత్రి కురిసిన అకాల వర్షానికి మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యం పూర్తిగా తడిసిపోయింది.దింతో రైతన్నలకు తీవ్ర నష్టం జరిగిందని విషయం తెలుసుకొన్న తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని చేగొమ్మ క్రాస్ రోడ్ వద్ద ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, మండలంలోని మల్లేపల్లి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రంలోని తడిచిన ధాన్యాన్ని పరిశీలించి, రైతులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా పోతినేని సుదర్శన్ రావు మాట్లాడుతూ... రాష్ట్రవ్యాప్తంగా, ముఖ్యంగా జిల్లాలో వరి పంట మంచిగా దిగబడి వచ్చిందని, ఈ పండించిన పంటను రైతుల దగ్గర కొనుగోలు చేయటంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లనే అకాల వర్షానికి కళ్ళల్లో ధాన్యం పూర్తిగా తడిసిపోయిందని, ఏ కొనుగోలు కేంద్రాల్లో చూసిన ప్రస్తుతం సుమారు 3 నుంచి 4 బస్తాలు ధాన్యం ఉందని ఖమ్మం జిల్లా నుండి ముగ్గురు మంత్రులు రైతులకు మాత్రం ఉపయోగం లేకుండా ఉందని, ధాన్యం కొనుగోలు విషయంలో మాత్రం రైతుల ఇబ్బందులు తీర్చుటలో వెనుకబడి ఉన్నారని ఎప్పటికైనా రాష్ట్ర మంత్రులు స్పందించి జిల్లాలో, రాష్ట్రంలో తడిసిన ధాన్యాన్ని తక్షణమే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు మల్లెల సన్మ తరావు, మండల అధ్యక్ష కార్యదర్శులు తోటకూరి రాజశేఖర్, బిక్కసాని గంగాధర్. వ్య.స. కార్మిక సంఘం మండల నాయకులు కర్ణబాబు, మాజీ సర్పంచ్ రవి, రాధాకృష్ణ, ప్రతాప్, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు

# పర్మిషన్ ఒక చోట.. నిర్మాణం మరో చోట



- కోర్టుకేసులో ఉన్న భూమికి పెట్రోల్ బంక్ నిర్మాణ అనుమతులు
- అనుమతులు ఇచ్చిన ఆర్డీవో, తహసీల్దార్.. అనుమతి పత్రాల్లో కనిపించని సర్వేయర్, ఆర్ఐ రిపోర్ట్..?
- బాధితుడు మొత్తుకుంటున్న, కోర్టు మందలించిన పట్టించుకోని కూసుమంచి రెవెన్యూ అధికారులు
- రీవెరిఫికేషన్ చేస్తమన్న హామి ఇచ్చిన తహసిల్దార్.. పెట్రోల్ బంక్ పనులు తక్షణమే ఆపేయాలి
- బంక్ నిర్వాహకుడిపై చర్యలు తీసుకోవాలి.. విలేకర్ల సమావేశంలో బాధితుడు అర్వపల్లి రాము ఆరోపణ

(కూసుమంచి-మహా): కోర్టులో కేసు ఉన్నప్పటికి ఆ భూమిలో నిర్మాణ పనులకు అధికారులు అనుమతులు ఇవ్వోచ్చా..? సర్వేయర్ ఇచ్చిన మ్యాఫ్ తహసీల్దార్ సంతకం లేకుండా బయటకు ఇవ్వోచ్చా..? రెవిన్యూ ఇన్స్పెక్టర్ రిపోర్ట్ లేకుండా ఫైల్ ను తహసీల్దార్ అప్రూవల్ చేయోచ్చా..? పెట్రోల్ బంక్ నిర్మాణం చేయాలంటే తహసీల్దార్ అనుమతి ఒక్కటే సరిపోతుందా..? తహసీల్దార్ ఏ రిపోర్టర్ పంపించిన ఆర్డీవో అమోదిస్తారా..? కోర్టులో ఉన్న భూమికి తహసీల్దార్ అనుమతులు ఎలా ఇచ్చారు..? బాధిత రైతు విలేఖర్లకు మెరపెట్టుకునే పరిస్థితి ఎందుకు వచ్చింది.. బాధిత రైతు చెప్పిన మాటలేంటో..చూద్దాం..?

కోర్టులో కేసు నడుస్తున్న భూమిలో పెట్రోల్ బంక్ నిర్మాణానికి కూసుమంచి తహసీల్దార్ అనుమతులు ఇచ్చారని, కేసు నడుస్తుండగా అనుమతులు ఎలా ఇస్తారో చెప్పాలని బాధితుడు కూసుమంచి గ్రామానికి చెందిన అర్వపల్లి రాము అధికారులను కోరారు. ఈ సమస్యపై జిల్లా ఉన్నతాధికారులు స్పందించి తన బాధను అర్థం చేసుకుని కేసు విచారణ చేయాలని, తప్పు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. శుక్రవారం కూసుమంచి మండల కేంద్రంలోని కూసుమంచి ప్రెస్ క్లబ్ లో విలేకర్ల సమావేశంలో అర్వపల్లి రాము మాట్లాడారు. మా తండ్రి అర్వపల్లి శంభయ్యకు కల్లెపు ఉపేంద్ర అనే కూతురు, రామకృష్ణ , రాము అనే ఇద్దరు కుమారులు ఉన్నారని, మాకు నేషనల్ హైవే పక్కనే కూసుమంచి రెవెన్యూ పరిధిలో 381 సర్వే నెంబర్ లో 2.25ఎకరాల వ్యవసాయ భూమి ఉందన్నారు. నేషనల్ హైవే రోడ్డు కిందా 18.1/3 కుంటల భూమి వెళ్ళగా దానికి రూ.6,97,666 నష్టపరిహారం అర్వపల్లి రామకృష్ణ పేరుతో ఇచ్చారని తెలిపారు. అయితే అంతకు ముందే అర్వపల్లి శంభయ్యకు చెందిన భూమి విషయంలో ఖమ్మం జిల్లా కోర్ట్ నందు పార్టిషన్ పిటిషన్ వేశామని తెలిపారు. కోర్టు కేసులో ఉన్న భూమికి నష్టపరిహారం ఒక్క కుమారుడి పేరుతో ఎలా ఇస్తారని ఆనాటి జాయింట్ కలెక్టర్ అనురాగ్ జయంత్ కు ఫిర్యాదు చేయగా తక్షణమే విచారణ చేపట్టిన జేసీ, రామకృష్ణ కు ఇచ్చిన నష్టపరిహారం ను జాయింట్ కోర్టులో డిపాజిట్ చేయడం జరిగిందన్నారు.

## కోర్టులో ఉన్న భూమికి బంక్ కు అనుమతులు...

ఉమ్మడి ఆస్తిపై కోర్టులో పిటిషన్ ఉండగా, అట్టి భూమిలో మరో వ్యక్తి పెట్రోల్ బంక్ నిర్మాణం చేసుకునేందుకు కూసుమంచి తహసిల్దార్ థర్డ్ పార్టీకి అనుమతించిందని అర్వపల్లి రాము ఆరోపించారు.

కూసుమంచి రెవెన్యూలోని సర్వేనెంబర్ 381అ1/2 ఖమ్మం జిల్లా కోర్టు నందు తన సోదరుడు అర్వపల్లి రామకృష్ణ 2011లో పార్టిషన్ పిటిషన్ వేసి ఉన్నారని, 2015 నందు జాతీయ లోక్ అదాలత్ నందు ఫైనల్ డిగ్రీ పొంది ఉన్నారన్నారు. ఐటెం నెంబర్ 4 గల భూమిని ఎవ్వరికీ వేరు చేయలేదని, ఈ భూమిని కూడా పార్టీషన్ కోసం కోర్టులో పిటిషన్ దాఖలు చేశామని తెలిపారు. మరో పార్ట్ భూమి ఎన్ హెచ్ఏఐ కి గంగబండతండవైపు సర్వే నెంబర్ 381ఇ 1/2/2/1 లో అర్వపల్లి రామకృష్ణ నుండి థర్డ్ పార్టీ ఓ వ్యక్తి పెట్రోల్ బంక్ కొరకు లీజు అగ్రిమెంట్ చేసుకున్నాడని తెలిపారు. ఇదే సర్వే నెంబర్ లో నిర్మించాల్సిన పెట్రోల్ బంకును దానికి బదులుగా ఎన్ హెచ్ఎఐ రోడ్డు కు కుడివైపున కూసుమంచి వైపు సర్వే నెంబర్ 381అ1 /2 లో పెట్రోల్ బంక్ నిర్మాణం చేస్తున్నారని తెలిపారు. ఈ విషయంలో కూసుమంచి తహసిల్దార్ పెట్రోల్ బంక్ నిర్మాణం చేపట్టడానికి అనుమతులు ఇచ్చారని తెలిపారు . దీనిని వెంటనే ఇక నుండి మార్చాలని అదేవిధంగా కోర్టు కేసులో ఉన్న భూమిలో థర్డ్ పార్టీకి బంకు నిర్మాణానికి ఎలా అవకాశం ఇస్తారని నేను అనేక దఫాలుగా తహసీల్దార్ ను కలిసేందుకు వెళ్తుంటే తనపై చీదరించుకోవడం, ఆగ్రహించడం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కోర్టులో ఉన్న భూమిలో పెట్రోల్ బంక్ కు అవకాశం ఇచ్చిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అర్వపల్లి రాము కోరారు. అలాగే జిల్లా ఉన్నతాధికారులు స్పందించి తక్షణమే విచారణ చేసి బంక్ యజమానులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.







## ఆర్టీఐతో నిజానిజాలు వెలుగులోకి..

కోర్టుకేసులో ఉన్న భూమిలో పెట్రోల్ బంక్ నిర్మాణానికి ఎలా అనుమతులు ఇచ్చారో సమాచారం ఇవ్వాలని సమాచార హక్కు చట్టం ద్వారా పిటిషనర్ తహసీల్దార్ ను కోరగా రెండు నెలలైనా సమాచారం ఇవ్వలేదు. దీంతో పిటిషనర్ అప్పిల్ కు వెళ్ళగా తహసిల్దార్ వెంటనే స్పందించి పెట్రోల్ బంక్ అనుమతుల వివరాలను బాధితుడికి అందించారు. దీంతో రెవెన్యూ లీలలు బయటకు వచ్చాయి. సర్వేయర్ తప్పుడు రిపోర్టుతో, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రిపోర్ట్ లేకుండా తహసీల్దార్ అప్రూవల్ చేసి, ఆర్డీవో కు ఫైల్ ను పంపించారు.

## ఫీల్డ్ విజిటి చేసినప్పటికి తప్పు జరిగిందా..?

పెట్రోల్ బంక్ అనుమతుల కోసం దరఖాస్తు రాగా స్పందించిన ఆర్డీవో, తహసీల్దార్ ఫీల్డ్ విజిట్ చేశారు. బంక్ యజమాని చెప్పింది నిజమని భావించిన అధికారులు బంక్ నిర్మాణానికి అనుమతుల ఇచ్చినట్లు తెలుస్తోంది..

## కోర్టు కేసు లేదని చెబితేనే అనుమతి ఇచ్చాను: తహసీల్దార్

కోర్టు కేసులో ఉన్న భూమిలో పెట్రోల్ బంక్ నిర్మాణం విషయమై అర్వపల్లి రాము చేసిన ఆరోపణలపై కూసుమంచి తహసిల్దార్ కరుణాశ్రీ ని కూసుమంచి విలేకర్లు వివరణ కోరగా కోర్టులో కేసు లేదని ఆ భూమి పార్టేషన్ చేసుకున్నామని, ఆ తరువాతనే లీజ్ కు తీసుకున్నామని బంక్ యజమాని మాకు చెప్పడం వల్లన అనుమతులు ఇచ్చామని తెలిపారు. ముందుగా ఏ వన్ నోటీస్ జారీ చేసి 15 రోజులు అనంతరం అన్ని కాగితాలు ఇచ్చామని తెలిపారు. అన్ని రికార్డు ప్రకారమే ఎక్కడ పొరపాటు లేకుండా పెట్రోల్ బంక్ అనుమతికి ముందుకెళ్లామని, కానీ భూమి ఒక దగ్గర ఉండి మరో చోట బంక్ నిర్మాణం చేస్తున్నారనే విషయంపై తమను బంక్ యజమాని మిస్ గైడ్ చేసినట్లు కన్పిస్తుందన్నారు. ఖమ్మం ఆర్డిఓ నుండి అనుమతి వచ్చిందని, ఒక వేళ తప్పు జరిగింది అని తెలిస్తే కచ్చితంగా రీవెరిఫికేషన్ చేసి అనుమతులు రద్దు చేస్తామని చెప్పారు. ఒకవేళ లొకేషన్ మారినట్లయితే దానిని తిరిగి పునఃపరిశీలన చేస్తామని తెలిపారు.

# 70 లక్షల మొక్కలు నాటడమే వన మహోత్సవ లక్ష్యం

**భద్రాద్రి కొత్తగూడెం, మే 2 (మనంప్రతినిధి):** 2025-26 వన మహోత్సవంలో భాగంగా 70 లక్షల మొక్కలు నాటడమే లక్ష్యమని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ అన్నారు. శుక్రవారం ఐ డి ఓ సి కార్యాలయం సమావేశం మందిరంలో అన్ని శాఖల అధికారులతో వనమహోత్సవం పై ఐటీడీఏ పీవో రాహుల్ మరియు అటవీశాఖాధికారి కృష్ణ గౌడ్ తో కలిసి కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో పచ్చదనం పెంచాలని లక్ష్యంతో ప్రభుత్వం ఏటా మొక్కలు పెంచే కార్యక్రమాన్ని చేపడుతుందని, దీనిలో భాగంగా అన్ని శాఖలకు లక్ష్యాలను నిర్దేశించారు. ఈ ఏడాది వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా రైతులకు, ఇంటి ఆవరణ, రహదారుల వెంట, కెనాల్ బండ్ ప్లాంటేషన్ చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. అత్యధికంగా జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖకు 30 లక్షల మొక్కలు, టీ జి ఎఫ్ డి సి శాఖకు 12 లక్షల మొక్కలు, అటవీశాఖ 10 లక్షలు, సింగరేణి 10 లక్షలు, ఉద్యానవన శాఖ 5.7 లక్షలు, వ్యవసాయ శాఖ 5 లక్షలు, ఇరిగేషన్ 2 లక్షల మొక్కలు నాటాలని లక్ష్యాలను నిర్దేశించారు. వన మహోత్సవంలో భాగంగా నాటే మొక్కలు ఎక్సైజ్ శాఖ అధికారులు తాటి మరియు ఈత చెట్లను నాటాలన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు మునగ మొక్కలు, అటవీశాఖ వెదురు మొక్కలు, విద్యాశాఖ అధికారులు అన్ని పాఠశాలల్లో ఔషధ మొక్కలు అయినటువంటి తులసి, కరివేపాకు, ఉసిరి, మునగ మరియు వెలగ మొక్కలను నాటాలన్నారు. ఇరిగేషన్ అధికారులు జిల్లావ్యాప్తంగా ఉన్న కెనాల్ బండ్ ప్లాంటేషన్ లో సుబాబులు మరియు వట్టివేర్ల మొక్కలు నాటాలన్నారు. ఆసక్తి గల రైతులకు అటవీ శాఖ నర్సరీలలో టేకు, ఎర్రచందనం మరియు వెదురు మొక్కలు అందుబాటులో ఉన్నాయని అటవీ శాఖ అధికారి కృష్ణ గౌడ్ తెలిపారు. అన్ని శాఖల అధికారులు వారికి నిర్దేశించిన లక్ష్యాలను సాధించటానికి ఖచ్చితమైన ప్రణాళికను రూపొందించుకోవాలని, వారికి కావలసిన మొక్కలను గ్రామీణ అభివృద్ధి సంస్థ నర్సరీ నుండి తీసుకోవాలన్నారు. వన మహోత్సవంలో భాగంగా జిల్లాకు కేటాయించిన లక్ష్యం ప్రకారం మొక్కలు నాటేందుకు స్థలాలు గుర్తింపు, గుంతల త్రవ్వకం చేపట్టాలన్నారు. మొక్కలు నాటడం తో పాటు మొక్కల సంరక్షణకు చర్యలు తీసుకోవాలని, నాటిన ప్రతి మొక్కకు జియో ట్యాగింగ్ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, జిల్లా వైద్య శాఖ అధికారి భాస్కర్ నాయక్, జిల్లా ఉద్యాన శాఖ అధికారి కిషోర్, ఇరిగేషన్ ఈ ఈ అర్జునరావు, పంచాయతీరాజ్ ఈ ఈ శ్రీనివాసరావు, బీసీ సంక్షేమ అధికారి ఇందిరా, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి తిరుపతయ్య, లీడ్ బ్యాంకు మేనేజర్ రామిరెడ్డి, జిల్లా మార్కెటింగ్ అధికారి పాల్గొన్నారు.



# టీం వర్క్‌తోనే అభివృద్ధి

**ఖమ్మం, మే -2:మహా:** ఒక సంస్థ, వ్యవస్థ అభివృద్ధిలో నడవాలంటే టీం వర్క్ చాలా ముఖ్యమని, ఒక్కరి వల్ల ఏదీ సాధ్యం కాదని, టీం వర్క్ తోనే అభివృద్ధి సాధ్యం అవుతుందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం మంత్రి, ఖమ్మం నగరంలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్యలతో కలిసి సర్దార్ పటేల్ స్టేడియంలో 8 కోట్ల 50 లక్షలతో చేపట్టిన సింథటిక్ రన్నింగ్ ట్రాక్, 50 లక్షలతో చేపట్టిన టేబుల్ టెన్నిస్ షెడ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ సింథటిక్ రన్నింగ్ ట్రాక్ తెలంగాణ రాష్ట్రంలో 5 చోట్ల మాత్రమే అందుబాటులో ఉందని, ఖమ్మం నగరంలో 6వ సింథటిక్ రన్నింగ్ ట్రాక్ నిర్మించుకుంటున్నామని, ఈ సౌకర్యం కల్పించడం వల్ల భవిష్యత్తులో ఖమ్మం నుంచి మంచి క్రీడాకారులు వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. సింథటిక్ రన్నింగ్ ట్రాక్ ను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని, రన్నింగ్ ట్రాక్ నిర్మాణంతో పాటు నిర్వహణకు కూడా పక్కా ప్రణాళిక రూపొందించాలని అన్నారు. మన పిల్లలకు మంచి శిక్షణ అందించే విధంగా కోచ్ లను ఎంపిక చేయాలని అన్నారు. క్రికెట్ క్రీడాకారులకు స్టేడియం ఏర్పాటు చేసేందుకు 20 ఎకరాల భూమి గుర్తించాలని మంత్రి ఆర్డీఓకు సూచించారు. వైద్య కళాశాల, సమీకృత గురుకులంతో పాటు ఖమ్మంకు అందుబాటులో ఉండేలా పెద్ద స్టేడియం ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకుని వెళ్లి మంజూరు చేయిస్తానని అన్నారు. ఒక సంస్థ, వ్యవస్థ నడవాలంటే టీం వర్క్ చాలా ముఖ్యమని, ఒక్కరి వల్ల ఏదీ సాధ్యం కాదని, క్రీడల వల్ల మనం టీం వర్క్ నేర్చుకుంటామని అన్నారు. పాలన పరంగా అధికారులు, ప్రజా ప్రతినిధులు బృందంగా పనిచేస్తే భవిష్యత్ తరాలకు మెరుగైన వసతులు కల్పించవచ్చని అన్నారు. భారత దేశంలో క్రీడలు మరింత పెరగాల్సిన అవసరం ఉందని, సీఎం రేవంత్ రెడ్డి సైతం క్రీడలకు ప్రాధాన్యత కల్పిస్తూ స్టేడియం, మినీ స్టేడియం నిర్మాణాలకు కృషి చేస్తున్నారని, గ్రామీణ ప్రాంతాల నుంచి నైపుణ్యం గల క్రీడాకారులు బయటకు రావాలని ఆకాంక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.



## ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపివేయాలి

**మణుగూరు, మహా:** మణుగూరు మండలం సిపిఐ పార్టీ కార్యాలయంలోఅఖిలపక్ష రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో అఖిలపక్ష పార్టీల సమావేశం నిర్వహించారు. సమావేశంలో బి అయోధ్య ,వట్టంనారాయణ దొర,కాటబోయిననాగేశ్వరరావు, మిడిదొడ్ల నాగేశ్వరరావు,మల్లిడి లోకేష్, సత్రపల్లి సాంబశివరావు, జ్యోతి బసు,సోమేశ్వర గౌడ్, పెనుగొండ సాంబ,బోయిల్ల వెంకటేశ్వర్లు,జంగంమోహన్ రావు హాజరై మాట్లాడుతూ..కగార్ ఆపరేషన్ పేరుతో ఆదివాసీలు, పేద ప్రజల పైన ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను వ్యతిరేకిస్తూ, అమాయకమైన ప్రజలను హింసిస్తున్నారని ,వేధిస్తూ ఇబ్బందులు గురిచేస్తున్నారని, ప్రజల ప్రాణాలను రక్షణ లేకుండా చేస్తున్నారని "కగార్ "పేరుతో పోలీసులు చేస్తున్న యుద్ధ వాతావరణాన్ని వెంటనే నిలుపుదల చేయాలని, కేంద్ర బలగాలను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యబద్ధంగా మావోయిస్టులతో కేంద్ర ప్రభుత్వం చర్చలు జరపాలని, కగార్ ఆపరేషన్ ని వెంటనే నిలిపివేయాలని, అఖిలపక్ష రాజకీయ పార్టీలు, కుల సంఘాలు ఏకగ్రీవంగా డిమాండ్ చేశాయి. తర్వాత భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామన్నారు.అఖిలపక్ష సమావేశంలో ఎస్కె సర్వర్, రాయల భిక్షం, లక్ష్మి, కొత్తపల్లి సీతారాములు, బోసెట్టి సతీష్, గోడిశాల రాములు, ఆదిలక్ష్మి, నాగారపు సతీష్ కుమార్,సంజీవరెడ్డి, దుర్గం ప్రణయ్ కుమార్, ఉపేందర్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.



## కాపర్ వైరు తరలిస్తున్న వాహనం పట్టివేత


**కారేపల్లి, మహా:** ఇల్లందు కు చెందిన వ్యక్తి బోలోరో వాహనంలో కాఫర్ తరలిస్తుండగా కారేపల్లిలో పట్టుకున్నారు. ఇటీవల ఉసిరి కాయలపల్లి సోలార్ ప్లాంట్‌లో కాఫర్ వైరు చోరీ జరిగింది. ఈక్రమంలో చోరీకి గురైన కాపర్ వైరును ఖమ్మం తరలిస్తున్నారనే సమాచారంతో కారేపల్లి పోలీసులు వాహనాన్ని అదుపులోకి తీసుకోని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. దీనికి సంబంధించి విచారణ చేస్తున్నట్లు ఎస్సై ఎన్.రాజారాం తెలిపారు.



## కౌలు బకాయిలు వసూళ్లకు ప్రత్యేక కార్యాచరణ

**కారేపల్లి, మహా:** దేవదాయ శాఖ భూములకు సంబంధించి కౌలు బకాయిల వసూళ్లకు ప్రత్యేక కార్యాచరణ సిద్దం చేసినట్లు దేవాదాయశాఖ ఇన్‌స్పెక్టర్ బేల్ సింగ్ అన్నారు. శుక్రవారం కారేపల్లి మండలం మాధారం గ్రామపంచాయతీ కార్యాలయంలో దేవదాయ సాగు భూముల వేలం పాటను ఈవో వేణుగోపాలాచార్యులు అధ్యతన నిర్వహించారు. ఈవేల పాటకు హాజరైన ఇన్‌స్పెక్టర్ బేల్ సింగ్ మాట్లాడుతూ కౌలు చెల్లించకుండా ఉన్న బకాయి పడ్డ వాటిని ఈనెల 5వరకు స్పెషల్ డ్రైవ్ వసూళ్ల చేయటం జరుగుతుందని, అప్పటి వసూళ్లు కాని భూముల పాత కౌలు రద్దు చేసి కొత్తగా బహిరంగ వేలం వేయటం జరుగుతుందన్నారు.దేవదాయ భూములను కౌలుకు తీసుకున్న రైతులు తప్పని సరిగా ప్రతి ఏటా కౌలు చెల్లించాలన్నారు. కారేపల్లి మండల పరిధిలో పర్సా అనంతరామయ్య ధర్మసంస్థ ఇల్లందుటౌన్ అనుబంధ దేవాలయాల్కైన ఇల్లందులోని శ్రీ విశ్వేశ్వరస్వామి ఆలయం, గేటుకారేపల్లిలో శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయాల క్రింద పట్టా భూములు ఉన్నాయన్నారు. 2025-26, 2026-27, 2027-28 సంవత్సరాల కౌలుకు సంబంధించి ఈనెల 6వ తేదిన అయా గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద వేలం పాట ఉంటుందని తెలిపారు. అసక్తికల రైతులురూ.2వేలు ధరావత్తు చెల్లించి పాటల పాల్గనవచ్చాన్నారు. శుక్రవారం మాధారం లో నిర్వహించిన వేలం పాటను ఈనెల 6వ తేదికి వాయిదా వేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ సిబ్బంది తోటకూరి వెంకటేశ్వర్లు, పర్సా సాయి లలిత్, శ్రీకాంత్ రెడ్డి, గణితి నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

## నీట్‌కు బందోబస్తు ఏర్పాట్లు



**భద్రాద్రి కొత్తగూడెం, మే 2 ( మనంప్రతినిధి):** ఈ నెల 4వ తేదీన మధ్యాహ్నం రెండు గంటల నుండి 5 గంటల వరకు జరగనున్న నీట్ ప్రవేశ పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు శుక్రవారం తెలిపారు. జిల్లాలోని మూడు పరీక్షా కేంద్రాలైన కొత్తగూడెంలోని సింగరేణి ఉమేన్స్ కళాశాల,పాల్వంచ లోని టిజిఎస్ డబ్ల్యుఆర్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజ్(గర్ల్స్) మరియు యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ (కెఎస్ఎం) వద్ద పటిష్టమైన ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా పరీక్షా కేంద్రాల వద్ద విధులు నిర్వర్తించబోయే అధికారులతో ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు పలు సూచనలను చేసారు.

## నడిమూరు వైకుంఠదామానికి స్థల దానం



**కారేపల్లి, మహా:** కారేపల్లి మండలం ఉసిరికాయలపల్లి పంచాయతీ, నడిమూరు గ్రామంలో స్మశాన వాటిక లేక గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారు. గ్రామంలో మృతి చెందింతే చిన్నసన్నకారు రైతులు తమ చేలలో దహన సంస్కారాలు చేస్తున్నారు. భూమి లేని పేదల కుటుంబాలలో వ్యక్తులు మరణిస్తే ఇతరుల దయాదక్షణ్యాలపై ఆధారపడి ఉండాల్సి ఉంటుంది. ఈక్రమంలో గ్రామస్తులు ఉసిరికాయలపల్లి కోటమైసమ్మ తల్లి ఆలయ ట్రస్టీ, పర్సా ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పర్సా పట్టాభి రామారావు దృష్టికి తీసుకవెళ్ళటంతో స్పందించిన ఆయన నడిమూరు గ్రామంలో తన ఆధీనంలోని 5 గంటుల స్థలాన్ని స్మశాన వాటిక(వైకుంఠదామం)కు దానం చేశారు. దీనికి సంబంధించి గ్రామస్తులు శుక్రవారం బోర్టును ఏర్పాటు చేసుకున్నారు. స్మశాన వాటికకు స్థలం దానం చేసిన డాక్టర్ పర్సా పట్టాభి రామారావు ను గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో రెడ్డిబోయిన శ్రీనివాస్, బోడ సెట్రాం, భూక్య మాన్‌సింగ్, తాండ్ర కార్తీక్, గొల్లమందల రాములు కాటయ్య, చిగురు రంగయ్య, కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో పాడి గేదెలు మృతి

**కారేపల్లి, మహా:** విద్యుత్ ఘాతంతో ఐదు పాడి గేదలు మృతి చెందిన ఘటన శుక్రవారం కారేపల్లి మండలం బొక్కలతండ సమీపంలో చోటుచేసుకుంది. బుధవారం రాత్రి ఈదురుగాలులకు బొక్కలతండా సమీపంలో వ్యవసాయ బావలకు వెళ్ళు విద్యుత్తు లైను ఆరు స్తంభాలు నెలకొరిగాయి విద్యుత్తు స్తంభాలు పడిపోయిన విషయాన్ని రైతులు విద్యుత్ అధికారులకు సమాచారం ఇచ్చారు. విద్యుత్ సరఫరాను నిరుపేసినట్లు అధికారులు రైతులకు తెలిపారు. ఈ క్రమంలో బొక్కల తండాకు చెందిన భానోత్ హతీరాం అనే రైతు చెందిన ఐదు పాడి గేదెలు మేతకు ఆ ప్రాంతానికి వెళ్లాయి. ఆ ప్రాంతంలో పడిపోయిన విద్యుత్ లైన్ ను తాకిన గేదెలు అక్కడికక్కడే మృతి చెందాయి.

## రైతులు ఆందోళన చెందనవసరం లేదు

**నేలకొండపల్లి, మే 2 మహా:** గత రాత్రి కురిసిన వర్షం వలన ధాన్యం కొంత మేరకు తడిసిందని రైతులు ఆందోళన చెందనవసరం లేదని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు పేర్కొన్నారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ లో తడిసిన ధాన్యం ను శుక్రవారం పరిశీలించారు. రైతులతో మాట్లాడారు...ఏ మేరకు ధాన్యం తడిసినవి అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు..రైతులు ఆధైర్యపడొద్దని సూచించారు. మంత్రి శ్రీనివాసరెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని.. రైతులకు న్యాయం జరుగుతుందని అన్నారు. కేంద్రాలకు వచ్చిన ప్రతి గింజను కొనుగోలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, కాంగ్రెస్ నాయకులు కొడాలి గోవిందరావు, నల్లాని మల్లిఖార్జునావు, కడియాల నరేష్ పాల్గొన్నారు.

## రెవిన్యూ సదస్సుల దరఖాస్తుల క్షేత్ర స్థాయి పరిశీలన

**నేలకొండపల్లి, మే 2 మహా:** భూ భారతి అమలు కు నేలకొండపల్లి మండలం ను పైలెట్ ప్రాజెక్ట్ గా ఎంపిక చేసి రెవిన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను క్షేత్ర స్థాయి లో విచారణ కోసం ప్రత్యేకంగా నాలుగు బృందాలను ఏర్పాటు చేశారు. శుక్రవారం ఆ బృందాలు క్షేత్ర స్థాయిలో దరఖాస్తు కు సంబంధించిన వివరాలు వెరిఫికేషన్ చేశారు. మండలం లోని బుద్దారం, చెరువుమాధారం, బోదులబండ, నేలకొండపల్లి గ్రామాలలో దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో విచారించారు. బుద్దారం లో %-% బోనకల్ డిప్యూటీ తహశీల్దార్ టి.కరుణాకరరెడ్డి, రఘునాధపాలెం మండల రెవిన్యూ ఇన్సెపెక్టర్ సత్యనారాయణ, ఏఈవో శిరీష, జూనియర్ మండల రెవిన్యూ ఇన్సెపెక్టర్ సత్యనారాయణ, ఏఈవో శిరీష, జూనియర్ అసిస్టెంట్ లు నవీన్ లు దరఖాస్తులను గ్రామంలో పొలాల వద్దకు వెల్లి విచారణ చేశారు. వివిధ అంశాల పై ఆరా తీశారు. పరిసర ప్రాంతాలలో రైతులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. సర్వేయర్ లు కొలతలు క్షేత్ర స్థాయిలో అధికారుల సమక్షంలో తీసుకున్నారు. ఈ వెరిఫికేషన్ ను నేలకొండపల్లి తహాశీల్దార్ వి.వెంకటేశ్వర్లు, డిప్యూటీ తహాశీల్దార్ ఇమ్రాన్, ఆర్.ఐ. లు ఆలస్యం మధుసూధన్రావు, అల్లం రవి తదితరులు పాల్గొన్నారు.

## వడదెబ్బకు వ్యక్తి మృతి

**ఖమ్మం రూరల్, మే 2, మహా:** ఖమ్మం రూరల్ మండలం ఆరెంపుల గ్రామంలో వడదెబ్బ తగిలి దోరెపల్లి శ్రీను (55 సం")అనే వ్యక్తి మృతి చెందాడు.గత వారం రోజులనుండి ఖమ్మం జిల్లాలో పెరిగిన ఉష్ణోగ్రతల కారణంగా దోరెపల్లి శ్రీను అస్వస్థకు గురయ్యాడు.కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం గురువారం మధ్యాహ్నం ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటంతో శ్రీను 1గం"సమయంలో తీవ్ర డీ హైడ్రేషన్ కు లోను కావడంతో హాస్పిటల్ కు తీసుకువెళ్ళే క్రమంలో మార్గ మధ్యలో మృతి చెందినట్లు తెలిపారు.చనిపోయిన దోరెపల్లి శ్రీను కు భార్య ఇద్దరు కుమారులు,ఒక కుమార్తె ఉన్నారు.

# పంట మార్పిడి విధానంతో నష్టాలను తగ్గించవచ్చు



**ఖమ్మం - మహా:** పంట మార్పిడి విధానంతో అకాల వర్షాల నష్టాలను తగ్గించవచ్చని, అకాల వర్షాల వల్ల దెబ్బతినని ఆయిల్ పామ్ వంటి లాభాసాటి పంటను రైతులు సాగు చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రఘునాధపాలెం మండలం సూర్య తండాలో గురువారం నాటి అకాల వర్షం, తీవ్రమైన గాలులకు దెబ్బతిన్న బొప్పాయి తోటలను, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ అకాల వర్షాల కారణంగా తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటికే 25 వేల ఎకరాలలో పంట నష్టం జరిగిందని, గత రెండు, మూడు రోజులుగా కురిసిన రాళ్ల వాన, అకాల వర్షాల వల్ల నష్టపోయిన పంటలపై కలెక్టర్లు నివేదికలు పంపారని మంత్రి తెలిపారు. అకాల వర్షాల వల్ల పంట నష్టపోయిన రైతులకు తాత్కాలిక సహాయం అందిస్తూ, ఏప్రిల్, మే నెలలో వచ్చే రాళ్ళ వానలకు పంట నష్టపోకుండా ఉండాలంటే ఆ కాలంలో తగిన పంటలు సాగు చేయాలని మంత్రి తెలిపారు. బొప్పాయి, మిర్చి, మొక్కజొన్న వంటి పంటలు నష్టపోతున్నాయని, ప్రభుత్వం అందించే పరిహారం సరిపోవడం లేదని, రైతు నష్టపోకుండా ఉండాలంటే పంట కాలం, పంటలు మార్చుకోవాలని మంత్రి సూచించారు. ఆయిల్ పామ్ వేసిన రైతులు అకాల వర్షాలతో నష్టపోవడం లేదని, రైతులందరూ ఆలోచన చేసి లాభసాటి పంటలు సాగు చేయాలని అన్నారు. పంట మార్పిడి విధానం తప్పనిసరిగా అమలు చేయాలని అన్నారు. నష్టం జరిగిన రైతులకు తాత్కాలికంగా ప్రభుత్వం తరఫున సహాయం అందిస్తామని, భవిష్యత్తులో ఇటువంటి నష్టాలు జరగకుండా చూసేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన అధికారి ఎం.వి. మధుసూదన్, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే బీజేపీ ధ్యేయం



**ఖమ్మం, మే 5, మహా:** ప్రజా సంక్షేమమే భారతీయ జనతా పార్టీ ధ్యేయమని, అన్ని వర్గాల ప్రజలకు సామాజిక న్యాయం కల్పించే దిశగా కేంద్ర ప్రభుత్వం ముందుకు సాగుతుందని ఆ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు ఉద్ఘాటించారు. జనగణనలో భాగంగా కులగణన కూడా నిర్వహించాలని బీజేపీ ప్రభుత్వం నిర్ణయించిన సందర్భంగా మోడీ ప్రభుత్వానికి దన్యవాదాలు తెలుపుతూ ఆపార్టీ ఖమ్మం జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు రాష్ట్ర కార్యవర్గంతో కలిసి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా మద్ధతుతో, వారి ఆమోదంతో బిజెపి ప్రభుత్వం అనేక చారిత్రాత్మక బిల్లులను ప్రవేశపెట్టి ఆమోదించిందన్నారు. గతంలో కాంగ్రెస్ పాలకులు యూపీఏ ప్రభుత్వంలో వారి స్వలాభం కోసమే బిల్లులను ప్రవేశపెట్టి బలవంతంగా ప్రజలపై రుద్దేవారని విమర్శించారు. ప్రజలకు లబ్ధి చేకూరేలా, సామాజిక న్యాయం కల్పించేలా పాలిస్తున్నది ఒక్క బిజెపి ప్రభుత్వం మాత్రమేనని, కుల మతాలకతీతంగా దేశ ప్రజలంతా బిజెపి బిల్లులను స్వాగతిస్తున్నారని హర్షం వ్యక్తం చేశారు. దశాబ్ధాల కాలం క్రితం జరిగిన జన గణన తప్ప ఇప్పటి వరకూ దాన్ని పునరుద్ధించిన దాఖలాలు కాంగ్రెస్ ప్రభుత్వం చేయలేకపోయిందన్నారు. అప్పటి జనాభా ప్రాతిపదికన ఆలోచిస్తే 50శాతం మేర జనాభా పెరిగిందని, దానికనుగుణంగా కులగణన నిష్పత్తి ప్రకారం సామాజిక న్యాయం చేయడమే బీజేపి లక్ష్యమని పేర్కొన్నారు. అందులో భాగంగానే జనగణనలో కులగణనను క్రోడీకరించిందని స్పష్టం చేశారు. కుల గణన వలన ఓబీసీలతో పాటు పేద మైనార్టీ వర్గాలకు కూడా రాజకీయపరంగా, ప్రభుత్వ సంస్థల్లో ఉద్యోగాల పరంగా, రిజర్వేషన్ల పరంగా న్యాయం చేకూరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కేంద్ర తీసుకున్న కులగణన నిర్ణయాన్ని ప్రజలు స్వాగతిస్తున్నారని, ప్రజలకు మేలు చేకూర్చేలా బిల్లులను ప్రవేశపెడుతూ వారి గుండెల్లో గూడు కట్టుకుంటున్న ప్రధాని నరేంద్రమోడీకి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పార్టీ రాష్ట్ర ఎగ్జిక్యూటీవ్ సభ్యులు సన్నె ఉదయ్ ప్రతాప్, ఇవి.రమేష్‌లు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కులగణను తీసుకురావడంలో ఏదో ఘనత సాధించినట్లు ప్రగల్భాలు పలుకుతుందని, ఆది నుండి కులగణను వ్యతిరేకించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఖమ్మం అసెంబ్లీ ఇన్‌చార్జ్ అల్లిక అంజయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి నున్నా రవి కుమార్, రాష్ట్ర ఓబీసీ మోర్చా ఎగ్జిక్యూటీవ్ సభ్యులు జ్వాలా నర్సింహారావు, జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల సుధాకర్, అధికార ప్రతినిధి వీరవెల్లి రాజేష్, పమ్మి అనిత, టేకుమల్ల వీరూగౌడ్, రవిరాథోడ్, ఆర్‌విఎస్.యాదవ్, రుద్రగాని మాదవ్ వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు, ముఖ్యనేతలు తదితరులు పాల్గొన్నారు.